

కలెక్టరేట్: కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సిబ్బంది

# కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

కలెక్టరేట్, జూన్ 18 : జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝూను మంగళవారం వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారుల సంఘం (DOARS), తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్‌జీవోస్), తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (TRESA) అధ్యక్షులు, సభ్యులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ సిబ్బంది నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూను జిల్లా కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లోని స్టేట్ చాంబర్స్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి ఆయనకు పూలబొకెను అందించి శాలువాతో సత్కరించారు. ఇక్కడ నాయకులు గడ్డం నర్సయ్య, చొప్పదండి ప్రకాశ్, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ తదితరులున్నారు.



కలెక్టరేట్: కలెక్టర్‌ను శాలువాతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సిరిసిల్ల టౌన్: కలెక్టర్‌ను సన్మానిస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్

### కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, జూన్ 18: టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ సంజయ్‌కుమార్ ఝూను మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజుల సుదర్శన్, అసోసియేట్ అధ్యక్షుడు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి రియాజ్‌పాషా, టెసా జిల్లా అధ్యక్షుడు ఆకారం జయంత్‌కుమార్, ఉపాధ్యక్షుడు కే ప్రవీణ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, తదితరులున్నారు.

# మురుగుతో అవస్థలు

- శుభ్రం చేయాలని మూడో వార్డు కాలనీవాసుల వేడుకోలు

కోనరావుపేట, జూన్ 18: నిజామాబాద్ గ్రామంలోని మూడో వార్డులో మురుగు కాలువతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామంలోని మురుగు నీరంతా కాలువ ద్వారా చివరలో ఉన్న ఇండ్ల వద్ద చేరి, పెద్ద కుంటగా మారింది. దీనికితోడు అకాల వర్షంతో నీరంతా ఇండ్లలోకి చేరి దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇండ్లల్లోకి మురుగు నీరు చేరడం ద్వారా అవస్థలు పడుతున్నా.. పట్టించుకోనేవారే కరువయ్యారని ఆవేదన చెందుతున్నారు. సమస్య పరిష్కరించాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా నామమాత్రంగా పనులు నిర్వహించి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ గ్రామంలో వ్యర్థాలన్నీ ఒకేచోట చేరి కంపుకొడుతున్నాయని, దోమలు వ్యాప్తి చెంది తినే ఆహార పదార్థాలు కలుషితం అవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి తమను రోగాల బారి నుంచి రక్షించాలని వేడుకుంటున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి కవితరెడ్డిని సంప్రదించగా, కొందరు కాలువను తీయనివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. దీంతో ఈ సమస్య తలెత్తున్నదని వివరించారు.



నిజామాబాద్ గ్రామంలో కాలువలో నిలిచిన మురుగు నీరు

# నీట్‌పై సమగ్ర విచారణ జరపాలి

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్

సిరిసిల్ల రూరల్, జూన్ 18: నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కష్టపడి చదివి పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలన్నారు. దేశ వ్యాప్తంగా జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చాలని, నీట్ అక్రమాలపై ప్రధాని నోరు తెరువాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో నీట్ పరీక్షా పత్రాలను అమ్ముకున్న వైనంపై ప్రధాని ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. నీట్ పరీక్షలో అక్రమాలతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్‌లో 67 మందికి ఫస్ట్ ర్యాంకు రావడం ఎన్నో రకాల అనుమానాలకు దారితీస్తుందని, అందులో ఒక సెంటర్ నుంచి 8 మంది వి ద్యార్థులకు 720 మార్కుల సాధించడంలో పేపర్ లీకేజీ వ్యవహారంతోనే జరిగిందన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న తెలంగాణలో కూడా 150 వరకు ఒక్క ర్యాంకు రాకపోవడం నీట్ అక్రమాలకు అద్దం పడుతుందన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, ఎంపీలు మౌనంగా ఉండడం దురదృష్టకరమన్నారు. నీట్‌లో గ్రేస్ మార్కుల విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీంతో తెలంగాణ విద్యార్థులు కూడా తీవ్రంగా నష్టపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్, నవీన్, ఒగ్గు అరవింద్, రుద్రవేణి సుజిత్, కోడం వెంకటేశ్, రాకేశ్, సుర రంజిత్, భాను, నరేశ్, తిరుపతి తదితరులున్నారు.

## ఈవో కృష్ణ ప్రసాద్ సెలవు పొడిగింపు

- రాజన్న ఆలయ ఈవోగా ఈనెల 30 వరకు ఆర్‌జేసీ రామకృష్ణ

వేములవాడ, జూన్ 18: రాజన్న ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ ప్రసాద్ అనారోగ్య కారణాలతో మే 24 నుంచి జూన్ 5వ తేదీ వరకు సెలవు తీసుకున్నారు. అయితే ఆరోగ్యం కుదుటపడకపోవడంతో 16 వరకు పొడిగించగా ప్రస్తుతం ఇన్‌చార్జి ఈవోగా ఉన్న ఆర్‌జేసీ రామకృష్ణ ఆదివారం ఆయన హైదరాబాద్ వెళ్లారు. అయితే మళ్లీ తన ఆరోగ్య రీత్యా ఈనెల 30 వరకు సెలవును పొడిగించాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను కోరడంతో మంజూరు చేసినట్లు తెలిసింది. మళ్లీ ఈ నెల 30 వరకు ఆర్‌జేసీ రామకృష్ణను ఇన్‌చార్జి ఈవోగా కొనసాగాలని దేవాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేయగా అయన ఈవోగా కొనసాగనున్నారు.

## వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ముస్తాబాద్, జూన్ 18 : పోతుగల్‌లోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలుర వసతి గృహంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వార్డెన్ కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 59 ఖాళీలు ఉన్నాయన్నారు. అడ్మిషన్ కోసం వసతి గృహంలో లభించే ఉచిత దరఖాస్తు ఫారం,పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను జత పరచాలని పేర్కొన్నారు. వివరాలకు పోతుగల్ వసతి గృహ సంక్షేమాధికారిని 9848 845598లో సంప్రదించాలన్నారు.

# బద్దిపోచమ్మకు ఘనంగా బోనాలు



బోనం నెత్తినపెట్టుకుని క్యూలైన్లలో నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్, జూన్ 18 : వేములవాడ రాజన్న అనుబంధ శ్రీ బద్దిపోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కల్లుపోసి, సారెపెట్టి, పట్నాలు వేసుకున్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో ఆలయ పర్యవేక్షకుడు హరిహరనాథ్ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ నక్క తిరుపతి, వెంకటేశ్, అంజయ్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## సభకు తరలిన విశ్వబ్రాహ్మణులు



హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న వేములవాడ స్వర్ణకారులు

వేములవాడ, జూన్ 18: స్వర్ణకారులపై పోలీసులు కేసుల వేధింపులు, వడ్రంగులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులపై చట్టాలను మార్చాలని హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన నిరసనకు స్వర్ణకారులు, వడ్రంగులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. వేములవాడ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు గిన్నెల శ్రీనివాస్, కార్యదర్శి కత్రోజు వెంకటేశ్, మాజీ అధ్యక్షుడు రంగు శ్రీనివాస్, కత్రోజు శ్రీకాంత్, రమణ, శ్రీధర్, గాలిపల్లి లక్ష్మణ్, కనపర్తి రామ్, చిలుముల రఘు తదితరులు తరలివెళ్లారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు



హైకోర్టు న్యాయమూర్తికి వేములవాడ రాజన్న చిత్రపటం అందిస్తున్న న్యాయవాదులు

గాంధీ చౌక్, జూన్ 18: హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల పోర్ట్ ఫోలియో జడ్జి జస్టిస్ రాధారాణిని మంగళవారం సిరిసిల్ల న్యాయవాదులు హైదరాబాద్‌లో కలిశారు. న్యాయవాదులు తమ సమస్యలను వివరించి జడ్జికి వినతి పత్రం సమర్పించారు. న్యాయమూర్తి సానూకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అంతకముందు వేములవాడ రాజన్న చిత్రపటాన్ని న్యాయవాదులు వారికి అందించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటి, న్యాయవాదులు రవీందర్‌రావు, అనిల్, నాగరాజుగౌడ్, శశాంక్, కిషన్, హరికృష్ణ ఉన్నారు.

## భవిత కేంద్రం ప్రారంభం

వేములవాడ రూరల్, జూన్ 18: వేములవాడ మండల విద్యాధికారి కార్యాలయ ఆవరణలో భవిత కేంద్రం ప్రారంభమైనట్లు ఐఈఆర్‌టీ జయలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేములవాడ మున్సిపల్ పరిధిలోని గ్రామాలతో పాటు అర్బన్ మండలాల్లోని దివ్యాంగులు భవిత కేంద్రంలో తమ పిల్లలను చేర్పించాలన్నారు. దివ్యాంగులకు అవసరమైన శిక్షణతోపాటు విద్య, ఫిజియోథెరపీని అందజేస్తున్నామన్నారు. దివ్యాంగుల తల్లితండ్రులు తమ పిల్లలను భవిత కేంద్రంలో చేర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పాత కక్షలతో మహిళ పై దాడి

- ఠాణాలో ఫిర్యాదు

సిరిసిల్ల రూరల్, జూన్ 18: పాతకక్షలతో తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో మహిళపై దాడి జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈమేరకు సదరు మహిళ తంగళ్లపల్లి ఠాణాలో మంగళవారం ఫిర్యాదు చేసింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన బచ్చపల్లి రేణుక (43) తన భర్త మల్లయ్య మృతి చెందడంతో తల్లి గారి ఊరైన మండేపల్లిలో నివసిస్తున్నది. ఈనెల 16న ఉదయం తన ఇంటి పెరటిలో గడ్డి తీస్తున్న రేణుకను, ఇంటి పక్కన ఉంటున్న తంగళ్లపల్లి రాము, తంగళ్లపల్లి పోచయ్య, తంగళ్లపల్లి రేణుక ఇనుప గొట్టం పైపు, గొడ్డలి కామతో దాడి చేశారు. రాము ఇనుప గొట్టంతో తలపై కొట్టడంతో, తల, నుదిటిపై తీవ్ర రక్త స్రావమైంది. పోచయ్య గొడ్డలి కామతో తలపై కొట్టబోగా రేణుక తప్పింకునే ప్రయత్నంలో కింద పడడంతో ఎడమ భుజానికి గాయమైంది. దీంతో స్పృహ తప్పిన రేణకను రాము, పోచయ్య, రేణుక మూకుమ్మడిగా దాడికి ప్రయత్నిస్తుండగా, రేణుక సోదరి దుర్గవ్వ, మేనత్త కొలపురం పోశెల్లవ్వ అడ్డుకోవడంతో వారు అక్కడి నుంచి పారిపోయారు. తంగళ్లపల్లి రాము, రేణుక, పోచయ్యలపై చట్టరీత్యా చ ర్యలు తీసుకోవాలని రేణుక ఠాణాలో ఫిర్యాదు చేసింది.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, సిరిసిల్ల గారి సన్నిధిలో
ఎస్.ఓ.పి. నెం. 05/2024
1. బాచుపల్లి సుమలత
2. బాచుపల్లి ఆరాధ్య డింపుల్ ... పిటీషనర్స్
మరియు
1) శ్రీయుత మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిల్లెల్ల బ్రాంచ్,
2) ఇన్ రే ... రెస్పాండెంట్స్
ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న పిటిషనర్ అయిన బాచుపెల్లి సుమలత, భర్త: తిరుపతి, వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: 6-182/c/1, జిల్లెల్ల గ్రామం, తంగళ్ళపల్లి మండలం గారు మరియు ఇతరులు రెస్పాండెంట్ నెం. 1 వద్ద యున్నటువంటి పెట్టుబడి రూ. 24,88,046/- (అక్షరాల ఇరువై నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేయిల నలభై ఆరు రూపాయలు) తీసుకొను నిమిత్తం పై న్యాయస్థానంలో '' సక్సెషన్ సర్టిఫికేట్'' జారీ కోరకు పై దావా వేసియున్నారు. ఇట్టి కేసు తేది. 20-06-2024 రోజున పై న్యాయస్థానంలో కలదు. ఇట్టి కేసులో ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములు అయిన ఉన్నచో తగు దస్తావేజుల ఆధారముగా పై న్యాయ స్థానంలో తేది. 20-06-2024 రోజున ఉ|| 10-30 నిలకు స్వతహాగా కాని లేదా ప్లీడర్ ద్వారా గాని హాజరు అయి జవాబు ఇవ్వగలరు. లేనిచో పిటిషనర్ గారు దాఖలు చేసిన కేసును విచారించి పిటిషనర్ గారికి '' సక్సెషన్ సర్టిఫికేట్'' జారీ చేయబడు అని తెలియజేయనైనది.
// న్యాయస్థానం వారి ఉత్తర్వు క్రమము //
సం/- సి.హెచ్. మహేష్ గౌడ్, వి గోవర్ధన్ రెడ్డి, గడ్డం ఆంజనేయులు
అడ్వకేట్స్, సిరిసిల్ల. సెల్ నెం. 9849092590, 9491561579

నమస్తే తెలంగాణ CLASSIFIED
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# ఎన్నికల హామీలు అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘ నేతలు



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

సిరిసిల్ల రూరల్, జూన్ 18: ఎన్నికల వేళ ఉపాధి హామీ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఏడాదికి రూ.12వేలు ఎప్పుడిస్తారని వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజు ప్రశ్నించారు. ఈమేరకు తంగళ్లపల్లి మండలం రాళ్లపేటలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘ నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరునెలలైనా అమలు చేయలేకపోవడం బాధాకరమన్నారు. రూ.12వేల ఆర్థిక సహాయం అందిస్తామని వాగ్దానం చేసి, మరిచారన్నారు. పింఛన్ రూ.4వేలకు పెంచడం, మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయంతోపాటు ఇతర హామీలిచ్చారని, నేటికీ అమలుకు నోచుకోకపోవడం లేదన్నారు. పక్క రాష్ట్రంలో నూతన సీఎం చంద్రబాబునాయుడు పింఛన్‌ను రూ.4వేలు అమలుకు శ్రీకారం చుట్టారని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఉపాధి హామీ పనులు కొన్నిచోట్ల చేసిన కూలీలకు వంద రూపాయలు కూడా రావడం లేదన్నారు. వీటితో ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఉపాధి కూలీలకు రోజు వారీ కూలి రూ.300 పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆచరణలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయ కార్మికుల ఉపాధి కూలీల సంక్షేమం విస్మరించి, వారి పొట్టలు కొట్టిన కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి, సంవత్సరంలో 200 రోజులు పనికల్పించి, రోజుకు రూ.600 కేటాయించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతంలో సైతం ఉపాధి పనులు కల్పించి, కేరళ మోడల్ చేయాలని సమగ్ర వ్యవసాయ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు పరశురాములు, శ్రీనివాస రెడ్డి, చిరంజీవి, నర్సయ్య, సోమ పరశురాములు, శ్రీనివాస్ ఉన్నారు.

## గ్రూప్-2 గ్రాండ్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలి

- డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి

ముస్తాబాద్, జూన్ 18 : గ్రూప్-2 అభ్యర్థుల కోసం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే నాలుగు గ్రాండ్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఒక ప్రకటనలో కోరారు. మొదటి గ్రాండ్ టెస్ట్ జూలై 7 నుంచి 9వ తేదీ వరకు, రెండో టెస్ట్ జూలై -15,16 తేదీల్లో మూడో టెస్ట్ జూలై 22,23 తేదీల్లో, నాలుగోవ టెస్ట్ జూలై 30,31 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమయం పేపర్ 1,3 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, పేపర్ 2 ,4మధ్యాహ్నం 1.30 నుంచి 4 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి కల్గిన వారు సంబంధిత వెబ్ సెట్‌లో ఆన్‌లైన్ ద్వారా జూలై 19వ వరకు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వివరాలకోసం 938188749, 02723-223004 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## 'విద్యాశాఖ మంత్రిని నియమించాలి'

కోనరావుపేట, జూన్ 18: ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూజం కార్తీక్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరునెలలు కావస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరికాదన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంలో విఫలమైందన్నారు. కార్పొరేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యం ఫీజుల పేరిట లక్షల్లో వసూలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యాశాఖ మంత్రిని నియమించి సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## ముస్తాబాద్ ఇన్‌చార్జి ఈవోగా మల్లికార్జున్

ముస్తాబాద్, జూన్ 18 : ముస్తాబాద్ మేజర్ పంచాయతీ ఇన్‌చార్జి ఈవోగా బూస మల్లికార్జున్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఇన్‌చార్జి ఈవోగా పనిచేసిన రాజుపై స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా జిల్లా అధికారులు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. దీనిపై ఇన్‌చార్జి ఈవో రాజు అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. మేజర్ పంచాయతీలో పాలన కుంటుపడుతుందని స్థానికులు ఉన్నతాధికారులకు విన్నవించడంతో ఇదే మండలంలోని ఆవునూర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బూస మల్లికార్జున్‌ను ఇన్‌చార్జి ఈవోగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జీపీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



ముస్తాబాద్ జీపీ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న యువజన సంఘాల నాయకులు

ముస్తాబాద్ జూన్ 18 : మేజర్ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లను నిర్మిస్తున్నారని, జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడంలేదని ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అఖిలపక్ష యువజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆందోళన చేశారు. మేజర్ గ్రామంలో పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం పూర్తయిన తర్వాత జరుగుతున్న నిర్మాణాలపై మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు చేసినా చర్యలు శూన్యమన్నారు. ప్రధాన రహదారులపై పర్మిషన్లకు విరుద్ధంగా ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అలాంటి నిర్మాణాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పది లీటర్ల గుడుంబా పట్టివేత

సిరిసిల్ల రూరల్, జూన్ 18: నేరెళ్లలో గుడుంబా అమ్ముతున్నారనే సమాచారం మేరకు మంగళవారం సీసీఎస్ పోలీసులు దాడులు చేశారు. గుడుంబా అమ్ముతున్న వృద్ధుడు బండే ఎల్లయ్యను పట్టుకున్నారు. అతడి వద్ద పది లీటర్ల గుడుంబా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. గుడుంబా, గుట్కా అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సెల్‌ఫోన్ అప్పగింత

ఇల్లంతకుంట, జూన్ 18 : మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తి శ్రీకాంత్ ఏప్రిల్ 10 న తన వీవో వై56 5జీ మొబైల్ ఫోన్ పోయిందని దరఖాస్తు చేయగా సీఈఐఆర్ సహాయంతో మంగళవారం పట్టుకున్నామని ఎస్ఐ రాజుగౌడ్ తెలిపారు. బాధితుడి మొబైల్ ఫోన్ ఇతర వ్యక్తి ఈరోజు ఫోన్‌లో నూతన సిమ్‌కార్డు వేయగా అలర్ట్ మెసేజ్ రావడం ద్వారా పట్టుకుని బాధితునికి అందజేశామన్నారు. ఫోన్ పట్టుకోవడంలో కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ కృషిని అభినందించారు. బాధితుడు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తహీనతను అధిగమించాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 18: రక్తహీనత సమస్యను అధిగమించేందుకు సిబ్బంది కృషి చేయాలని వైద్యాధికారి స్రవంతి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ వైద్యాధికారి చిరంజీవి, సూపర్‌వైజర్ మేరీ, పద్మ తదితరులున్నారు.

## మహిళ అదృశ్యం

ఎల్లారెడ్డిపేట, జూన్ 18: మండల కేంద్రానికి చెందిన ఎన్గందుల బూదవ్వ (54) అదృశ్యమైనట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కిషన్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 17న ముస్తాబాద్ మండలం నామాపూర్‌కు తమ బంధువుల ఇంటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లింది. సాయంత్రం నామాపూర్‌కు రాలేదని సమాచారం తెలుసుకుని పలువురి ఇండ్లలో ఆరాతీసినా సమాచారం తెలియలేదు. ఈ మేరకు ఆమె భర్త రాములు ఠాణాలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

## స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ముస్తాబాద్, జూన్ 18 : స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ముస్తాబాద్ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు చింతోజి బాలయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. తహసీల్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. బ్రహ్మంగారి ఆలయంలో మంగళవారం పట్టణ స్వర్ణకారుల సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతోజి బాలయ్య మాట్లాడుతూ, కార్పొరేట్ షాపుల వల్ల చేతివృత్తుల స్వర్ణకారుల జీవితాలు అతలాకుతులం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి సతీశ్, చింతోజి శ్రీనివాస్, నారోజు రాజు, వెంగళం శ్రీనివాస్, అనిల్, చింతోజి సంతోష్, సత్యనారాయణ, బ్రహ్మచారి, నవీన్, పాల్గొన్నారు.

## బాధితుడికి పరామర్శ

కోనరావుపేట, జూన్ 18: మండలంలోని వెంకట్రావుపేట రైతు మంతెన శంకర్ పాముకాటుకు గురై దవాఖానలో చికిత్స పొందుతుండగా బాధితుడిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. గాయం తీవ్రతపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మనోహర్‌రెడ్డి

వేములవాడ రూరల్, జూన్ 18: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన గుడిసె పెద్ద భూమయ్య అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. భూమయ్య మృతదేహనికి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గుడిసె పురుషోత్తం, మెట్ట దేవానంద్, గుడిసె సాగర్, మనోజ్, సదానందం, సతీశ్‌రెడ్డి, మహేందర్, అనిల్ ఉన్నారు.

## ఖతార్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- పాటలు పాడిన రుద్రంగి యువకుడు

రుద్రంగి, జూన్ 18: తెలంగాణ ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో రెండ్రోజుల క్రితం ఖతార్ దేశంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన యువకుడు, సింగర్ దాసరి అరుణ్‌కు ఆహ్వానం అందగా పాల్గొని పాటలు పాడాడు. ప్రశంసా పత్రం, మెమెంటోను అందుకున్నాడు. దాసరి అరుణ్ గ్రామంలోనే ఉంటూ ప్రైవేట్ ఆల్బమ్‌లు చేస్తుంటాడు. అరుణ్‌ను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి

రుద్రంగి, జూన్ 18: నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించామని డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎస్ఐ అశోక్‌తో కలిసి ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలకు, మద్యం తాగి, సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపిన వాహనదారులకు జరిమానాలతో పాటు కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

వేములవాడ రూరల్, జూన్ 18: వేములవాడ రూరల్ మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపడుతున్నట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి, మల్లారం, వట్టెంల, నూకలమర్రి రోడ్డులోని ప్రమాదకర మూలమలుపులను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రమాదకర మలుపుల వివరాలను సేకరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

వీర్నపల్లి, జూన్ 18 : నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్‌లో పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నులిపురుగుల సమస్య తీవ్రంగా ఉన్న చిన్నారులు రక్తహీనతతో బాధపడుతారన్నారు. పిల్లలందరూ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఇక్కడ సూపర్‌వైజర్ మేరీ, డాక్టర్ చిరంజీవి, పద్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల కమిటీ ఎన్నిక



మండలంలోని వెల్జీపూర్ పాల కేంద్రం నూతన కమిటీ సభ్యులు

ఇల్లంతకుంట, జూన్ 18 : మండలంలోని వెల్జీపూర్ గ్రామ కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అవిశెట్టి రామచంద్ర, డైరెక్టర్లుగా చిలువేరు సంతోష్ రెడ్డి, నాయిని మధుసూధన్, వెలిచాల శ్రీనివాస్‌ను గ్రామ పాల సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డెయిరీ రూట్ సూపర్‌వైజర్లు, సంఘం సెక్రటరీతోపాటు సభ్యులు పాల్గొన్నారు.